PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవనదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 77 సంచిక :3 20.1.2006 శుక్రవారం 12పేజీలు విడిప్రతి: రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే
మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

# ప్లీనరీతో పట్టు ఖాయం!

ఏఐసిసి ప్లీనరీ సదస్సుకు అట్టహాసంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. నభూతో నభవిష్యతి అన్పించుకోవాలన్నది ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రయత్నం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌వాదుల కళ్లలో పడడానికి ఇదొక సువర్ణ అవకాశం ఆయనకు. దాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తన శక్తినంతటినీ వినియోగిస్తున్నాడు. నూటపాతికేళ్ల కాంగ్రెస్ చరిత్రలో ఇప్పటి వరకు కనీవినీ ఎరుగని రీతిలో ప్లీనరీ ఏర్పాట్లు వుండాలన్నది ఆయన ఆశ. ఆ కోణంలో సోనియాగాంధీ మెప్పు పొందాలన్నది ఆకాంక్ష. చంద్రబాబు పుణ్యాన హైదరాబాద్ నగరంలో ఏర్పడిన ప్రాథమిక వసతులు రాజశేఖరరెడ్డికి అన్ని విధాల కలిసి వస్తున్నాయి. గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియం ప్లీనరీ సదస్సు నిర్వహణ సుకరం చేసింది. జాతీయ క్రీడల కోసం చంద్రబాబు నిర్మింప చేసిన ఐవిఆర్‌సి గేమ్స్ విలేజ్‌లోని ఇళ్ల సముదాయం నివాస కొరత తీర్చింది. హైటెక్ సిటీ రూపకల్పనలో భాగంగా నిర్మించిన రోడ్లు ఎంతో ఉపకరిస్తున్నాయి. ప్లీనరీ నిర్వహణకు హైదరాబాద్ కాకుండా, రాష్ట్రంలో మరొక నగరాన్ని ఎంపిక చేసి వుంటే చాలా ఇబ్బంది పడవలసి వచ్చేది.

ప్రాథమిక వసతులకు కష్టపడవలసిన అగత్యం తప్పింది కాబట్టి, తన సమయాన్ని, శక్తిని ప్లీనరీకి హాజరయ్యే అతిథుల మనసు చూరగొనే ఆహార, విహార ఏర్పాట్లపై కేంద్రీకరిస్తున్నాడు ముఖ్యమంత్రి. హైదరాబాద్ థమ్ బిర్యానీ, కాకినాడ కాజా, రాజమండ్రి పూతరేకులు, పాలకొల్లు పెసరట్టు, కర్నూలు జొన్న రొట్టె వంటి భోజన పదార్థాలతో ప్లీనరీ ప్రాంగణాన్ని ఘుమ ఘుమలాడించ బోతున్నారాయన. వచ్చే ముఖ్యులకు అత్యంత ఖరీదైన కార్లు, విలాసవంతమైన సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నం జరుగుతున్నది. మద్రాసు, బొంబాయి వంటి నగరాల నుంచి కూడా బెంజ్, బిఎండబ్ల్యు వంటి లగ్జరీ కార్లు పెద్ద సంఖ్యలో తెప్పిస్తున్నారు. ప్లీనరీకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు తన పేరు జీవితకాలం తలుచుకునేటట్లు చేయాలన్నది ఆయన తాపత్రయం. ప్రభుత్వ సలహాదారు, ముఖ్యమంత్రికి ఎంతో ఇష్టుడు అయిన డాక్టర్ కెవిపి రామచంద్రరావు ఈ బాధ్యత స్వీకరించాడు. పిసిసి అధ్యక్షుడు కేశవరావుది ఒట్టి వాగాడంబరమే. అన్ని ఏర్పాట్లూ తాను చేస్తున్నట్లు పత్రికల వారికి ప్రకటనలిచ్చుకోవడం తప్ప, ఆయన చేస్తున్న పని శూన్యం. ఎవరెవరికి ఎంట్రీ పాసులు ఇవ్వాలి అన్న దాని నుంచి, ఏ పూట ఏయే కూరలు వండించాలి అన్నంత

తరువాయి 7వ పేజీలో

**ఏఐసిసి ప్లీనరీ దిగ్విజయంగా నడిపించగలిగితే ఇక ముందు ఢిల్లీలో తన పలుకుబడి బాగా పెరుగుతుందన్నది ముఖ్యమంత్రి వైఎస్ నమ్మకం. నభూతో నభవిష్యతి అన్నట్లుగా జరిపి ఢిల్లీలో తన స్థానం సుస్థిరం చేసుకోవాలని తాపత్రయ పడుతున్నారాయన.**



## ప్రతిష్ట పెంచిన కన్వెన్షన్ సెంటర్

### చంద్రబాబు సృష్టి!

హైదరాబాద్ నగరానికి హైటెక్‌సిటీ అన్న పేరును సార్థకం చేస్తున్నది - కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ సెంటర్. పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య సమావేశాలు జరుపుకోవడానికి కన్వెన్షన్ సెంటర్ పేరిట బృహత్తర ఆడిటోరియంలు నిర్మించుకోవడం పాశ్చాత్య దేశాల వారికి అలవాటు. కొన్ని దేశాలలో కేవలం ఈ కన్వెన్షన్ సెంటర్ల వల్లనే టూరిజం అభివృద్ధి చెందుతూ వుంటుంది. అంతర్జాతీయ స్థాయి సమావేశాలు జరుపుకోవడానికి హైదరాబాద్‌ను కూడా ఒక కేంద్రంగా మలచాలంటే, అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్ ఒకటి నిర్మించి తీరాలని పలువురు పారిశ్రామికవేత్తలు సలహా ఇవ్వడంతో పాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రయత్నం మొదలు పెట్టారు. అంత భారీ స్థాయిలో భవన నిర్మాణానికి, ఆ తర్వాత దాని నిర్వహణకు నిధులు, సాంకేతిక యాజమాన్య పరిజ్ఞానం మన వద్ద లేవన్న వుద్దేశంతో దుబాయికు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ అనే ప్రసిద్ధ సంస్థకు ఈ బాధ్యత అప్పచెప్పారు. అందుకోసం 30 ఎకరాల

తరువాయి 12వ పేజీలో

నెల్లూరు ప్రజల పత్రిక - నిజాల నిప్పు కణిక

జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 2327354



మీ ఆశలకు ఇప్పుడు జమీన్‌రైతు

గొడుగు పట్టింది

చందా ఒకటే - లాభాలు రెండు

- ఏడాది పాటు పత్రికా పఠనం
- "2 ఫోల్డ్" గొడుగు ఉచితం



జమీన్‌రైతు

ముఖ్యమంత్రిపై కేంద్ర మంత్రుల కినుక!

కావలి కాంట్రాక్టర్ల జగడం - మాగుంటపై విష్ణు ధ్వజం!

50

కేవలం రూ.150లు

జమీన్‌రైతు సంవత్సర చందాగా చెల్లించిన వారికి ఈ నూతన సంవత్సర కానుక సమర్పిస్తున్నాము!

(1-12-2005 నుండి 31-3-2006వరకు మాత్రమే)

చందా చెల్లించిన వెంటనే రశీదుతోపాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డిడి (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు చెప్పే నిజాలు - అక్రమార్కుల గుండెల్లో శరాఘాతాలు

# మా అక్రమాలు అడగవద్దంటే ఎట్లా?

నెల్లూరు వేదాయపాళెంలోని బాలయోగి ఆశ్రమ భూమి ఆక్రమణలపై గత రెండు వారాలుగా మేము ప్రచురిస్తున్న వార్తలు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి గారికి బాగా మనసు కష్టం కల్గిస్తున్నాయి. ఊరకే చిరాకు పడిపోతున్నారాయన. మామీద కారాలు మిరియాలు నూరుతున్నాడు. అలినైతే సైనబడి కొరుక్కుతినే ధోరణిలో మాట్లాడుతున్నాడు. ఆయన అనుచరుడు, ఈ

**వేదాయపాళెం ఆశ్రమ భూమి దురాక్రమణకు అండగా నిలుస్తున్నది ఎమ్మెల్యే వివేకానందరెడ్డేనని చెప్పడానికి లెక్కకు మించిన ఆధారాలున్నాయి!**

భూఆక్రమణకు సూత్రధారి నూనెమిల్లు పెంచలరెడ్డిగా పిలువబడే సన్నపరెడ్డి పెంచలరెడ్డి ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి 'జమీన్‌రైతు'ను తిట్టిపోశారు. తన అనుచరులందరూ రోజుకొకరుగా ఇటువంటి పత్రికా సమావేశాలు పెట్టి తిట్ల వర్షం కురిపించాలని ఎమ్మెల్యే ఆదేశించారట. ఆయన కూడా స్వయంగా సావిత్రినగర్‌లోని మా ఆఫీసు ముందే ఒక సభ, ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టబోతున్నారట. ఆ సభనే మా కార్యాలయం పైకి దాడిగా మలచాలన్నది ఆయన ప్రయత్నం. ఆయన కోరికను మేమెందుకు కాదనాలి, అట్లనే జరిపించుకోనివ్వండి.

ఇటువంటి తిట్లు, శాపనార్థాలు మాకు అలవాటే. వాటి ప్రభావం మా మీద ఇంతకుముందు ఎప్పుడూ లేదు; ఇప్పుడు కూడా వుండబోదు. అయితే ఆశ్రమ భూమి ఆక్రమణపై వార్త వ్రాసినందుకు ఇంతగా విరుచుక పడుతున్న వివేకానందరెడ్డి, ఆ ఆక్రమణ నిజం కాదని కానీ, అందులో తన పలుకుబడి, తన అనుచరుల పాత్ర లేవని కానీ చెప్పలేక పోవడమే ఇక్కడ విశేషం. తన ప్రమేయం లేదని చెప్పాలంటే, ఆ ఆక్రమణను తొలగించేందుకు అధికారులకు స్వేచ్ఛ ఇవ్వాలి. ఆ స్వేచ్ఛ కల్పిస్తే, చేతికి అందిన 10కోట్ల ఆశ్రమ రాబడి చేజారి పోతుంది. అందువల్ల ఆ ఒక్క విషయంలో మాత్రం మౌనం పాటిస్తున్నారు. తనను అవినీతి పరుడిగా చిత్రీకరిస్తున్నారు అన్నది ఆయన ఆవేదన. నిజమే ఇంతకాలం ఏ మచ్చా లేకుండా గడిపిన రాజకీయవాదికి ఒక్కసారిగా తన నిజ స్వరూపం బట్టబయలు కావడం కష్టం కల్గించే విషయమే. కానీ అందుకు మా బాధ్యత ఏమి వుంది? ఆయన చేయని తప్పులను మేము ప్రస్తావించడం లేదు. జరిగిన కుంభకోణం గురించి మాత్రమే వ్రాస్తున్నాము.

ఈ ఆక్రమణతో తనకు సంబంధమే లేదని పెంచలరెడ్డి మేకపోతు గాంభీర్యంతో ప్రకటన చేశాడు. కానీ ఆశ్రమ భూమిలో వినాయక స్వామి గుడి వుండే ప్రదేశం, మెయిన్ రోడ్డును ఆనుకొని 60 అంకణాలు ఆయన పేరుతో రిజిష్టర్ అయి వుంది. ఇందులో ఆయన ప్రమేయం వుంది అనడానికి ఇంతకంటే ఆధారం మరేమి కావాలి? ఆశ్రమ కమిటీ నుంచి ఇంతకాలం ఆ భూమిని తన ఆధీనంలో వుంచుకుంటూ వచ్చిన స్వామి వెంకటరమణాజీని తప్పించి, తన స్నేహితులు, దగ్గరి బంధువులతో కొత్తగా పునర్వ్యవస్థీకరించాడు పెంచలరెడ్డి. మునగపాటి చిన్న వెంకటసుబ్బరాజు, బోడె శ్రీనివాసులురెడ్డి, మోలి రత్నారెడ్డి, దగ్గుపాటి వేణుగోపాలరెడ్డి, కలువాయి మల్లెం కొండారెడ్డి ఈ కమిటీలో కొత్త సభ్యులు. వీరిలో వేణు

తరువాయి 7వ పేజీలో




బాలయోగి ఆశ్రమ భూమి సన్నపరెడ్డి పెంచలరెడ్డి బృందం 62ప్లాట్లుగా విభజించి అమ్మకానికి పెట్టింది. రిజిష్ట్రార్ కార్యాలయంలో వారు సమర్పించిన ప్లాన్ ఇది!


# జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా), నెల్లూరు

## ప్రగతి పథంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ

### 1. ఇందిర ప్రభ - సి.ఎల్.డి.పి. :- (సమగ్ర భూమి అభివృద్ధి పథకము)

నెల్లూరు జిల్లాలో ఈ పథకం 46 మండలాల్లో అసైన్డ్ మరియు సి.జె.ఎఫ్.ఎస్. భూములను ఆర్.ఐ.డి.ఎఫ్. IX మరియు X ద్వారా రూ॥ 4166.94 లక్షల వ్యయంతో అభివృద్ధి పరచు చున్నాము. ఈ పథకము క్రింద 7021 షెడ్యూల్డ్ కులముల వారు, 2041 షెడ్యూల్డ్ తరగతుల వారు 2073 వెనుక బడిన తరగతుల వారు, మరియు 527 మంది ఇతరులు వెరశి 12442 కుటుంబాల వారికి లబ్ధి చేకూరుచున్నది.

### 2. బంజరు భూముల అభివృద్ధి పథకము :- (ఐ.డబ్ల్యు.డి.పి.)

జిల్లాలోని 46 మండలాల్లో 48 వాటరు షెడ్ల నిర్మాణము ద్వారా రూ॥1440 లక్షల వ్యయంతో 24000 హెక్టార్ల బంజరు భూములను అభివృద్ధి పరచుచున్నాము. ఈ పథకములో యస్.ఎం.సి. రాతి కట్టడములు నిర్మాణము అమలు పరచుట ద్వారా, నీటి నిల్వ, గ్రామ ప్రజలకు ఉపాధి, కల్పించబడుచున్నది.

### 3. ఆంధ్ర ప్రదేశ్ మైక్రో ఇరిగేషను పథకము : - (ఎ.పి.ఎమ్.ఐ.పి.)

జిల్లాలోని 46 మండలములలో ప్రారంభమైన ఈ పథకము క్రింద 60% సబ్సిడీతో 2500హెక్టార్ల బిందు సేద్యము, 50% సబ్సిడీతో 800 హెక్టార్ల తుంపర్ల సేద్యమును రూ॥1100 లక్షల వ్యయముతో అమలు పరచు చున్నాము. ఇప్పటి వరకు బిందు సేద్యము క్రింద 749 హెక్టార్లు, తుంపర్ల సేద్యము క్రింద 625 హెక్టార్లకు సబ్సిడీ ఇవ్వడమైనది. వర్షాభావ ప్రాంతములను అభివృద్ధి చేయుటలో జట్రోఫా సాగును (బయోడీజల్) అభివృద్ధి పరచుటలో భాగంగా 500 హెక్టార్ల భూమిని గుర్తించడం జరిగింది. 288.82 హెక్టార్లలో జట్రోఫా ప్లాంటేషన్ జరిగినది. జట్రోఫా సాగు రైతులకు 90% సబ్సిడీపై బిందు సేద్యమునకు కావలసిన పరికరములు సరఫరా చేయబడుచున్నది.

### 4. ఆంధ్ర ప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్ల చట్టము - 2002 :

జిల్లాలోని 46 మండలములలో ఏర్పాటు చేసిన మండల అథారిటీల ద్వారా, భూగర్భ జలాన్ని పెంపొందించుట, భూమిని పరిరక్షించుట, చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించుట జరుగుచున్నది.



శ్రీ ఎస్.రాజశేఖర్ నాయుడు, M.Sc(Ag)
ప్రాజెక్టు డైరెక్టర్,
జిల్లా నీటి యాజమాన్య సంస్థ, నెల్లూరు

శ్రీ ఎం.రవిచంద్ర, I.A.S.,
కలెక్టర్ మరియు ఛైర్మన్,
జిల్లా నీటి యాజమాన్య సంస్థ, నెల్లూరు



## అడగవద్దంటే ఎలా

2వ పేజీ కొరవ

గోపాలరెడ్డి, మల్లెం కొండారెడ్డిలు పెంచల రెడ్డి సమీప బంధువులు. ఆశ్రమ కమిటీ నుంచి తప్పుకున్నందుకు ప్రతిఫలంగా స్వామీజీకి వీరు పెద్ద మొత్తంలో పరిహారం ముట్టచెప్పారు. అయితే అది డబ్బు రూపంలో కాకుండా, కమిటీ అధ్యక్షుడిగా తనను తాను నియమింప చేసుకున్న సుబ్బరాజు కుటుంబీకులు నిర్మించిన ధీరజ్ అపార్ట్‌మెంట్లలో మూడు ఇళ్లను స్వామీజీ పేరిట రిజిష్టర్ చేసినట్లు రుజువులు లభిస్తున్నాయి. స్వామీజీకి ఈ ఇళ్ల పరిహారం కట్టించిన వెంటనే వీరు మొత్తం ఐదెకరాల భూమిని 62 ప్లాట్లుగా విభజించారు. అందులో 28 ప్లాట్లను ఇప్పటికే అమ్మివేశారు కూడా. ఈ స్థలంపై కోర్టు కేసులున్నాయని, ఇది ప్రభుత్వం స్థలంగా కోర్టులు నిర్ధయించి వున్నాయని తెలిసి కూడా ఈ 28 మందికీ రిజిస్ట్రేషన్లను కూడా చేశారు. భూఆక్రమణ విషయంలో వీరు చూపుతున్న బరితెగింపుకు ఇంతకంటే నిదర్శనం వేరే అవసరం లేదు.

ఆశ్రమ భూమి ఆక్రమణ విషయంలో జిల్లా అధికార యంత్రాంగం నిరామయంగా చూస్తూ వుండిపోవడం తప్ప, ఏమీ చేయలేక పోతున్నదన్నది వాస్తవం. ఈ భూమిలో అక్రమంగా కట్టిన భవనాలను తొలగించడంలో కలెక్టర్‌తో సహా ఏ అధికారీ సాహసించలేక పోతున్నారు. దాని జోలికి వెళ్తే ఒప్పుకునేది లేదని ఎమ్మెల్యే వివేకానందరెడ్డి తీవ్రంగా హెచ్చరించడంతో అధికారులు మౌనంగా వుండిపోవలసి వస్తున్నది.

వివేకానందరెడ్డి అక్రమాలకు పాల్పడుతున్నాడని అకారణంగా నిందించడం మా వుద్దేశం ఎంతమాత్రం కాదు. ఆ అవసరం కూడా లేదు. కానీ ఈ ఆశ్రమ భూమి విషయంలో మాత్రం ఆయన చేసింది, చేస్తున్నది పూర్తిగా తప్పు అన్నది మా నిశ్చితాభిప్రాయం. అందులో ఎంత మాత్రం మొగమాటం లేదు. ఎమ్మెల్యేగా గెలిచింది ప్రజలకు ఉపయోగపడడానికే తప్ప, ప్రజల ఆస్తులను అనుచరులకు అక్రమంగా కట్టబెట్టడానికి కాదు అన్న నిజం ఆయన తెలుసుకుంటే ఈ విమర్శలు, వివాదాలే వుండవు కదా?

## ప్లీనరీ

మొదటి పేజీ కొరవ

వరకు మొత్తం నిర్ధయం రామచంద్ర రావుదే. ప్లీనరీ ఖర్చు మొత్తం సమకూరుస్తున్నది కూడా ఆయనే. ఏ పనికి కూడా డబ్బు అన్నది లెక్క చేయడం లేదు. ఇన్ని కోట్లా అన్న ప్రశ్న వేసేవారు లేరు. పని ముఖ్యం తప్ప డబ్బు కాదు అన్నది ప్లీనరీ నిర్వహణలో వైఎస్ అనుసరిస్తున్న విధానం. ఎంత లేదనుకున్నా పదిహేను నుంచి ఇరవై కోట్ల వరకు హారతి కర్పూరమై పోతాయని అంచనా.

ఇటీవల కాలంలో రాష్ట్రంలో జరిగే రెండవ ప్లీనరీ సదస్సు కావడంతో, సహజంగానే ఆ రెండింటికీ పోలిక వస్తున్నది. 1991లో తిరుపతిలో ప్లీనరీ నిర్వహించాడు అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి. ఇన్నివేల మంది అతిథులకు వసతి, భోజనం వంటి సౌకర్యాలు కల్పించ దానికి తిరుపతిలో ఆనాడు ఏ మాత్రం అవకాశం లేదు. దానితో ఊరి బయట అడవి వంటి చోటు ఎంపిక చేసి, కళ్లు మూసి తెరిచేలోగా అక్కడొక నూతన నగర నిర్మాణమే చేయించాడు జనార్ధనరెడ్డి. ఆనాటికి ఆయనకు సన్నిహితంగా వుండిన మాగుంట సుబ్బరామరెడ్డి ఆ నిర్మాణ బాధ్యత స్వీకరించారు. అప్పుడు జరిగిన ఏర్పాట్లు, పెట్టిన భోజనం రుచి, చేసిన మర్యాదల గురించి ఈనాటికీ కొందరు ఏఐసిసి సభ్యులు గొప్పగా చెప్పుకుంటూ వుంటారన్నది వాస్తవం. ఈనాటి హైదరాబాద్ ప్లీనరీ నిర్వహణ దాన్ని మించి జరిపించకుంటే ఆ జ్ఞాపకాలు చెరిగిపోవని; ఆ పోలికతో తనకు ఇబ్బంది వస్తుందని రాజశేఖరరెడ్డి గారికి బాగా తెలుసు. అందువల్లనే అంత కష్టపడుతున్నారాయన.

ప్లీనరీని దిగ్విజయంగా నడిపించ గలిగితే, ఇక ముందు ఢిల్లీలో తన పలుకుబడి బాగా పెరుగుతుందన్నది ఆయన అంచనా. అది నిజం కూడా. ఢిల్లీ వర్గాలలో ఇప్పటికే రాజశేఖరరెడ్డి అంటే సదభిప్రాయం వుంది. మొన్నటి మునిసిపల్ ఎన్నికలలో పార్టీని గెలిపించిన తీరు; నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగిస్తున్న జోరు ఆయనకు ఢిల్లీ పెద్దల వద్ద మంచి మార్కులు వేశాయి. ఈ సభతో దాన్ని సుస్థిరం చేసుకోవాలన్నది తాపత్రయం. అందుకాయనకు పరిస్థితులు కూడా అనుకూలిస్తున్నాయి. తిరుపతి ఏఐసిసి నిర్వహణ సమయంలో ఇదే రాజశేఖరరెడ్డితో సహా కాంగ్రెస్‌లో చాలామంది నేతలు అప్పటి ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డి గారిపై అసమ్మతి యుద్ధం నడుపుతూ వుండినారు. ప్రతిపక్షాల కంటే ఎక్కువగా పత్రికలలో విమర్శలు గుప్పించేవారు. కానీ ఈనాడు రాజశేఖరరెడ్డికి ఆ సమస్య లేదు. తానొక గేట్‌మెన్ వలె మీరు ఎక్కడ నిలబడమంటే అక్కడ నిలబడి, ఏ పని చేయమంటే ఆ పని చేస్తానని ప్రకటించాడు జనార్ధనరెడ్డి గారు. పార్టీ పరంగా ఏ కాంగ్రెస్ ముఖ్యమంత్రికీ దొరకని సహకారం అందుతున్నది రాజశేఖరరెడ్డికి. ప్లీనరీ తర్వాత ఆయనకు ఇటు పార్టీపైన, అటు ప్రభుత్వం పైన, ఢిల్లీ వర్గాలలో కూడా తిరుగులేని పట్టు దొరుకుతుందన్నది పరిశీలకుల అంచనా. రానున్న మూడేళ్ల పాటు ప్రభుత్వాన్ని నడపడానికి ఆ నైతిక స్థైర్యం ఎంతగానో ఉపకరించబోతుంది.



వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఏర్పాటైన సంక్రాంతి సంబరాల సభలో మాట్లాడుతున్న వెంకయ్య నాయుడు. వేదికపై సోమంతు గోపాలరెడ్డి, జెకె, దువ్వూరు రాధయ్య తదితరులున్నారు.

## ఉదయగిరి దుర్గం

5వ పేజీ కొరవ

రించుకొని మకరజ్యోతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. జ్యోతి దర్శనానంతరం స్వామి గ్రామోత్సవం జరిగింది. మాగుంట కుటుంబీకులు ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వ్యవహరించారు. నెల్లూరు ఆర్టీసి–2 డిపో నెల్లూరు నుంచి తుమ్మగుంటకు ప్రత్యేక బస్సులను నడపడంతో భక్తులు ఇబ్బంది పడకుండా స్వామిని దర్శించుకోగలిగారు.



